
# బీఆర్‌ఎస్ గెలుపు ఖాయం

వెల్దండ, నవంబర్ 6: కల్వకుర్తి అసెంబ్లీ ఎన్నికల్లో 50వేల మెజార్టీతో బీఆర్‌ఎస్‌అభ్యర్థి జైపాల్‌యాదవ్ గెలుపు ఖాయమని కల్వకుర్తి మున్సిపల్ చైర్మన్, బీఆర్‌ఎస్ రాష్ట్రనేత ఎడ్మసత్యం అన్నారు. సోమవారం వెల్దండ బీఆర్‌ఎస్ పార్టీ కార్యాలయంలో మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. కల్వకుర్తిని ఐటీ హబ్‌గా మార్చడం, 3 కొత్త మండలాలు, ఆమనగల్లులో రెవెన్యూ డివిజన్ ఏర్పాటు కోసం ఎమ్మెల్యే పడుతున్న కృషి అభినందనీయమన్నారు. కేటీఆర్ సభకు దాదాపు 80 వేల మంది రావడమే జైపాల్‌యాదవ్ గెలుపునకు నిదర్శనమన్నారు. సమావేశంలో రైతుబంధు సమితి అధ్యక్షుడు భాస్కర్‌రావు, సర్పంచులు వెంకటేశ్వర్‌ర్‌రావు, అంజీనాయక్, అంజయ్య, నాయకులు ఎడ్మవెంకట్‌రెడ్డి, బీమయ్యగౌడ్, మత్స్యశాక డైరెక్టర్ వెంకటయ్య, బాలు, మల్లయ్య, రాము, ఆనంద్, శివ, ఆర్కెగౌడ్, చలిచీమల, శ్రీను, రాజు, వెంకట్, గజిని శ్రీను, శంకర్, జంగు తదితరులు ఉన్నారు.


బాధిత కుటుంబాన్ని పరామర్శిస్తున్న ఎడ్మసత్యం


వెల్దండలో మాట్లాడుతున్న మున్సిపల్ చైర్మన్ ఎడ్మసత్యం

### బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం

వెల్దండ నవంబర్ 6: మండల పరిధిలోని లింగారెడ్డిపల్లిలో కుమ్మరి జంగయ్య సోమవారం గుండెపోటుతో మృతి చెందాడు. ఈ విషయం తెలియడంతో కల్వకుర్తి మున్సిల్ చైర్మన్ ఎడ్మసత్యం బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. పార్థివదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను ఓదార్చి రూ.5 వేలు సాయం అందజేశారు. కార్యక్రమంలో పోతెపల్లి మాజీ సర్పంచ్ ఎడ్మ వెంకట్‌రెడ్డి, బీఆర్‌ఎస్ నాయకులు సోమయ్య, రవి గౌడ్, అశోక్, వెంకటయ్య, శేఖర్‌గౌడ్ ఉన్నారు.

## సీఎం కేసీఆర్.. రాష్ట్రానికి శ్రీరామరక్ష


గులాబీ కండువాలు కప్పి బీఆర్‌ఎస్‌లోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్

ఆమనగల్లు, నవంబర్ 6: తెలంగాణ రాష్ట్రానికి సీఎం కేసీఆర్ శ్రీరామ రక్ష అని, అభివృద్ధి, సంక్షేమంలో మన రాష్ట్రం దేశానికే రోల్ మాడల్‌గా నిలుస్తుందని ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ అన్నారు. ఆమనగల్లు పట్టణంలోని ఆలేటి నారాయణ ఫంక్షన్ హాల్‌లో వెల్దండ మండలంలోని గోల్లోనిపల్లి గ్రామానికి కాంగ్రెస్, బీజేపీ పార్టీలకు చెందిన 20 మంది నాయకులు, కార్యకర్తలు బీఆర్‌ఎస్ పార్టీలోకి చేరారు. వారికి ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ మాట్లాడుతూ కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటామన్నారు. ఎవరికి ఎలాంటి ఇబ్బందులున్నా తమ దృష్టికి తీసుకొస్తే పరిష్కరిస్తానన్నారు. ఈ తొమ్మిదిన్నర ఏండ్లలో నియోజకవర్గంలో ఎంతో అభివృద్ధి సాధించమన్నారు. బీజేపీ , కాంగ్రెస్ పార్టీల నాయకులు కులాలు, మతాల మధ్య చిచ్చుపెట్టి ఓట్లు దన్నుకునే ప్రయత్నం చేస్తున్నారని అటువంటి పార్టీల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. పార్టీ కార్యకర్తలు, నాయకులు ప్రభుత్వం ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి పార్టీ బలోపేతానికి కృషి చేయాలన్నారు. నియోజకవర్గంలో వివక్ష పార్టీలు కనుమరుగు కానున్నాయన్నారు. మోసపూరిత హమీలతో కాంగ్రెస్, బీజేపీ పార్టీలు అధికారంలోకి రావాడానికి విశ్వ ప్రయత్నాలు చేస్తున్నప్పటికీ ఆ పార్టీలను రాష్ట్ర ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరన్నారు. ప్రజా సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తున్న బీఆర్‌ఎస్‌కే ప్రజలు మళ్లీ పట్టం కట్టేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ తోట గిరి యాదవ్, జిల్లా ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యుడు నేనావత్ పత్యానాయక్, రై.స, స అధ్యక్షుడు నిట్ట నారాయణ, ఎంపీటీసీ దోనాదుల కుమార్, మైనార్టీ విభాగం అధ్యక్షుడు సయ్యద్ ఖలీల్, వస్పుల సాయిలు, తోట కృష్ణ, బీఆర్‌ఎస్ యువజన విభాగం నాయకులు కొమ్ము ప్రసాద్, డేరంగుల వెంకటేష్, జంతుక కిరణ్, చలీచీలమల సతీశ్, కంబాలపల్లి రమేశ్, భాస్కర్, బోల్లు గణేశ్, గుజ్జరి గోపి, హనీఫ్, అక్బర్, అప్సర్, రమేశ్, కడమంచి రాము, సుదర్శన్, వినయ్‌కుమార్, వెంకటపురం శివ,రేపని శివ, పాషా, యాదగిరి పాల్గొన్నారు.

## రాజ్యాధికారంతోనే బీసీలకు సామాజిక న్యాయం


విలేకరులతో మాట్లాడుతున్న జాజుల శ్రీనివాస్‌గౌడ్

కల్వకుర్తి రూరల్, నవంబర్ 6: బీసీలు చట్ట సభలలో రాజ్యాధికారం సాధించినపుడే వారికి సామాజిక న్యాయం సాధించబడుతుందని బీసీ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజులశ్రీనివాస్‌గౌడ్ అన్నారు. సోమవారం కల్వకుర్తి పట్టణంలోని పద్మశాలీ కల్యాణ మండపంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ అగ్రవర్ణాల నాయకులు బీసీలను రాజకీయంగా ఎదగనివ్వకుండా కేవలం ఓటు బ్యాంకింగ్ రాజకీయాలకు మాత్రమే వినియోగించుకుంటున్నారని విమర్శించారు. కార్యక్రమంలో సంఘం నాయకులు దుర్గయ్యగౌడ్, నాగేశ్‌గౌడ్, సుధాకర్, సురేశ్‌గౌడ్, మల్లీశ్వరి, భానుచందర్, శివ, పలువురు ఉన్నారు.

## రేషన్‌లారీ తనిఖీ


ఆమనగల్లులో రేషన్ లారీ పత్రాలను పరిశీలిస్తున్న అధికారి రఘునందన్

ఆమనగల్లు, నవంబర్ 6: గిడ్డంగుల నుంచి చౌకధర దుకాణాలకు రేషన్ చేర వేసే రవాణాలో పారదర్శకతకు ప్రథమ ప్రాధాన్యమని పౌరసరఫరాల శాఖ ఎన్‌ఫోర్స్‌మెంట్ డిప్యూటీ తాసీల్దార్ మాచన రఘునందన్ స్పష్టం చేశారు. సోమవారం ఆమనగల్లులో రేషన్ రవాణా చేస్తున్న లారీని ఆకస్మికంగా తనిఖీ చేశారు. గోడౌన్ నుంచి రేషన్ దుకాణాలకు బియ్యం చేరవేసే లారీలు జీపీఎస్‌తో అనుసంధానం చేయబడి ఉంటాయన్నారు. లారీల కదలికలపై ఎప్పటికప్పుడు నిఘా ఉంటుందన్నారు. గుత్తేదారు కూడా అనుమతించిన వాహనాలను మాత్రమే రవాణాకు ఉపయోగించాలని సూచించారు. ప్రజా పంపిణీ బియ్యం రవాణాలో ఎటువంటి అక్రమాలు జరిగినా చట్టపరంగా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.

# గులాబీ శ్రేణుల్లో జోష్


ప్రజా ఆశీర్వాదసభకు హాజరైన జనం (ఫైల్)

కల్వకుర్తి, నవంబర్ 6: ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆదివారం ఆమనగల్లు మున్సిపాలిటీలోని నిర్వహించిన ప్రజా ఆశీర్వాద సభ గులాబీ శ్రేణుల్లో జోష్ నింపింది. కల్వకుర్తి నియోజకవరంలోని 7మండలాలు, రెండు మున్సిపాలిటీల నుంచి పెద్ద ఎత్తున జనాన్ని సమీకరించడంలో బీఆర్‌ఎస్ నాయకులు సఫలీకృతులయ్యారు. సభకు అతిథిగా వచ్చిన బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిండెంట్ కేటీఆర్ ప్రసంగం బీఆర్‌ఎస్ శ్రేణుల్లో ఉత్సాహం రెట్టింపైంది. ఇదే గాకుండా కల్వకుర్తి మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం ఆధ్వర్యంలో వెల్దండ మండలానికి చెందిన పలువురు మాజీ ప్రజా ప్రతినిధులు మంత్రి కేటీఆర్ సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా వారు నిర్వహించిన ర్యాలీలు ఆకట్టుకున్నాయి. జనసమీకరణ పట్ల కేటీఆర్ సంతృప్తి వ్యక్తం చేయడంతో బీఆర్‌ఎస్ నాయకుల్లో సంతోషం నింపింది. ఎన్నికల వేళ కేటీఆర్ రావడంతో బీఆర్‌ఎస్ శ్రేణులు మరింత ఉత్సాహంతో ముందుకు సాగనున్నారు.

## మిత్రుడి కుటుంబానికి అండగా నిలిచిన స్నేహితులు


శ్రీనివాస్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న చిన్ననాటి మిత్రులు

కడ్తాల్, నవంబర్ 6: ఇటీవల మండల కేంద్రానికి చెందిన గాజుల శ్రీనివాస్ ఆకస్మికంగా మృతి చెందాడు. మృతుడు కడ్తాల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన 1991-92 పదవ తరగతి బ్యాచ్‌కి చెందిన విద్యార్థి. సోమవారం శ్రీనివాస్ చిత్రపటానికి చిన్ననాటి మిత్రులు పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం టెన్త్ క్లాస్ బ్యాచ్ తరుపున మృతుడి భార్య ప్రభావతికి రూ.1,02,000లు ఆర్థిక సాయం అందజేశారు. రాబోయే రోజుల్లో శ్రీనివాస్ కుటుంబానికి అండగా ఉంటామని భరోసానిచ్చారు. కార్యక్రమంలో క్లాస్‌మేట్స్ ఆయిళ్ల శ్రీనివాస్‌గౌడ్, చాట్ల వెంకటేశ్, జహంగీర్‌అలీ, గంప శ్రీను, చంద్రశేఖర్, రమేశ్‌గౌడ్, రాఘవేందర్, కుటుంబ సభ్యులు శేఖర్, ప్రశాంత్, సిరి, లక్ష్మీ ప్రసన్న, అశోక్‌ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్‌ఎస్ గెలుపును ఆపే శక్తి ఎవ్వరికీ లేదు


పెద్దాపూర్‌లో గోళి శ్రీనివాస్‌రెడ్డితో కలిసి నాయకుల ప్రచారం

వెల్దండ నవంబర్ 6: కల్వకుర్తిలో బీఆర్‌ఎస్ గెలుపును ఆపే శక్తి ఎవ్వరికీ లేదని, జైపాల్‌యాదవ్ గెలుపు ఖాయమైందని రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్, కల్వకుర్తి అసెంబ్లీ ఎన్నికల ఇన్‌చార్జ్ గోళి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. సోమవారం వెల్దండ మండలం పెద్దాపూర్‌లో నిర్వహించిన బీఆర్‌ఎస్ ఇంంటింటి ప్రచారంలో ఆయన పాల్గొన్నారు. కారు గుర్తు చూపి బీఆర్‌ఎస్‌కు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ముఖ్యమంత్రి కేసీఆర్ మూడోసారి సీఎం కావడం ఖాయమన్నారు. కాంగ్రెస్, బీజేపీ మూటముల్లె సర్దుకోక తప్పదన్నారు. అంతకుముందు గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్ గోరటి శ్రీను, నాయకులు చొక్కన్నపల్లి శ్రీనివాస్‌రెడ్డి, మల్కెడి కొండల్, వెంకటయ్య ఉన్నారు.

## మూడో రోజు 3 నామినేషన్లు

కల్వకుర్తి రూరల్, నవంబర్ 6: కల్వకుర్తి పట్టణంలోని ఎన్నికల రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో సోమవారం మూడో రోజు ఒకే మూడు నామినేషన్లు దాఖలయ్యాయి. శుక్రవారం నుంచి సోమవారం వరకు అభ్యర్థుల నుంచి మొత్తం 4 నామినేషన్‌లు స్వీకరించినట్లు ఆర్‌ఓ శ్రీను పేర్కొన్నారు. నామినేషన్ల సందర్భంగా కార్యాలయ ఆవరణలో పటిష్టమైన పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు. కార్యాలయ ఆవరణ నుంచి ఇరువైపులా 100 మీటర్ల వరకు భారీకేడ్లు ఏర్పాటు చేశారు. మూడో రోజు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కసిరెడ్డి నారాయణ రెడ్డి, స్వతంత్ర అభ్యర్థులుగా హనుమదాసు, ఆంజనేయులు యాదవ్‌లు నామినేషన్‌ను బాదేపల్లి రాజుగౌడ్ స్వతంత్ర అభ్యర్థిగా నామినేషన్ వేశారు.